## బీఆర్ఎస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ లతీఫ్


మహమ్మద్ లతీఫ్

కొడకండ్ల, నవంబర్ 1 : మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన మహమ్మద్ లతీఫ్‌ను బీఆర్ఎస్ మైనార్టీసెల్ ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశానుసారం బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ ఆసీఫ్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో మహమ్మద్ లతీఫ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మైనార్టీసెల్ అధ్యక్షుడు బాబర్, మహమ్మద్ షన్నా పాల్గొన్నారు.


పాలకుర్తి : సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ శ్రీనివాస్‌రావు


కొడకండ్ల : ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు



డాక్టరేట్ పట్టా అందుకుంటున్న మహేందర్

## మహేందర్‌కు డాక్టరేట్

పాలకుర్తి, నవంబర్ 1 : మండలంలోని విస్నూర్ గ్రామానికి చెందిన అరూరి మహేందర్ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 83వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్, శాంతను నారాయణ్ చైర్ ఆఫ్ అడోబ్ చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టా పొందారు. సౌర వాతావరణం నుంచి రేడియో ఉద్గారాల అధ్యయనం అనే అంశంపై రాసిన పరిశోధన గ్రంథానికి ఈ పట్టా వచ్చింది. మహేందర్‌ను గ్రామస్తులు అభినందించారు.

# 'ఎర్రబెల్లి' గెలుపు కోసం కృషి చేయాలి

- జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు
- బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం


దేవరుప్పుల : ధరావత్‌తండాలో మాట్లాడుతున్న నాయకులు

పాలకుర్తి, నవంబర్ 1 : పాలకుర్తి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు కోరారు. మండలంలోని హ ట్యాతండాలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన తండా ల్లో మౌలిక వసతులు కల్పించిన ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోసం గిరిజనులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి, కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో ఎర్రబెల్లి దయాకర్‌రావును గెలిపించాలన్నారు.

సమావేశంలో ఎస్టీసెల్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా వెంకన్న, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పోశాల వెంకన్నగౌడ్, పెండ్లి మహేందర్, ఉపసర్పంచ్ ఉద్దమీనాయక్, గర్వందుల మల్లేశ్, వెంకట్రాం, అజ్మీరా యాకన్న, లక్ష్మణ్, కున్సోతు చీనా పాల్గొన్నారు.

### నర్సింగాపురంలో బీఆర్ఎస్ ప్రచారం..

కొడకండ్ల, నవంబర్ 1 : పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపుకోసం మండలంలోని నర్సింగాపురం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని బుధవారం ప్రారంభించారు. సర్పంచ్ దండెంపల్లి శ్రీలత, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీశ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించారు. ప్రచారానికి అనూహ్య స్పందన వచ్చిందని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ప్రచారంలో వైస్ ఎంపీపీ వీరసోములు, ఉపసర్పంచ్ కప్పల శ్రీనివాస్, పసస రాజు, కప్పల రాజాలు, గోపాల్‌దాస్ భానుచందర్, దండెంపల్లి పెద్ద సోమయ్య, కొండ అంజయ్య, చిత్తలూరి వెంకటయ్య, పసస అశోక్, నూనెముంతల ఎల్లగౌడ్, ముత్యం భిక్షం, పసస యాకేశ్ పాల్గొన్నారు.

### గతం కంటే మెజార్టీ సాధిద్దాం..

దేవరుప్పుల, నవంబర్ 1 : మండలంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు గతం కంటే భారీ మెజార్టీ వచ్చేలా ఐక్యంగా కృషి చేయాలని బీఆర్ఎస్ మండల నాయకుడు కొత్త జలేందర్‌రెడ్డి కోరారు. ధరావత్ తండాలో మంగళవారం బూత్ లెవల్ కమిటీలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా హాజరైన జలేందర్‌రెడ్డి కార్యకర్తలతో మాట్లాడుతూ ఈ నెల రోజులు బూత్ లెవల్ ఇన్‌చార్జీలు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని సూచించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధిని, అందిన సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. కార్యక్రమంలో మండల నాయకుడు రాంకోటి, సర్పంచ్ గేమానాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు దేవానాయక్, వార్డు సభ్యులు రవి, యాదానాయక్, బిచ్యానాయక్, మహేందర్‌రెడ్డి, శ్యామల ఉప్పలయ్య, మధుకర్, గుగులోత్ రవి, నర్సింహ, అమర్ సింగ్, భీమానాయక్ ఉన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

పెద్దవంగర, నవంబర్ 1 : కాన్వాయిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కర్ర అశోక్‌రెడ్డి తల్లి కోమలమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. బీఆర్ఎస్ నాయకులు మృతురాలికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబాన్ని పరామర్శించారు. బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి సోమేశ్వర్‌రావు, ఆర్బీఎస్ మండల కన్వీనర్ సోమారెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాస్, రవీందర్‌నాయక్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కమలాకర్‌నాయక్, గ్రామ అధ్యక్షుడు కుమార్ యాదవ్, ఉప సర్పంచ్ చంద్రయ్య, నాయకులు సుధీర్‌కుమార్, సునీల్‌రెడ్డి, జ్ఞానేశ్వరచారి, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


కాన్వాయిగూడెంలో బీఆర్ఎస్ నాయకుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# విపక్షాలకు అధికారం ఇస్తే రాష్ట్రం ఆగం..

### బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్

పెద్దవంగర, నవంబర్ 1: విపక్షాలకు అధికారం ఇస్తే రాష్ట్రం ఆగమవుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈదురు ఐలయ్య, శ్రీరాం సంజయ్ అన్నారు. బుధవారం మండలంలోని గంట్లకుంట, కాన్వాయిగూడెంలో బీఆర్ఎస్ నేతలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. గంట్లకుంటలో స్థానిక సర్పంచ్ చింతల భాస్కర్‌రావు కళాకారు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎన్నికలు రాగానే మాయ మాటలు చెప్పే కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మొద్దన్నారు. ఆ పార్టీలు అధికారం వస్తే అంధకారమేనన్నారు. నిత్యం ప్రజలతో ఉండే మంత్రి దయాకర్‌రావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దెల కరుణ, బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జిలు గోపాల్‌రావు, సోమేశ్వర్‌రావు, ఆర్బీఎస్ మండల కన్వీనర్ సోమారెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాస్, రవీందర్‌నాయక్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కమలాకర్‌నాయక్, మాజీ మండల అధ్యక్షుడు యాదగిరిరావు, గ్రామ అధ్యక్షుడు కుమారస్వామియాదవ్, ఉప సర్పంచ్ చంద్రయ్య, బీఆర్ఎస్ నాయకులు సుధీర్‌కుమార్, సునీల్‌రెడ్డి, జ్ఞానేశ్వరచారి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

### గుండె నిండా అభిమానం

బయ్యారం : సీఎం కేసీఆర్‌పై తనకు ఉన్న అభిమానాన్ని ఓ దివ్యాంగుడు చాటుకున్నాడు. బుధవారం ఇల్లందులో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు గంధంపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు రాంబాబు తన త్రిచక్ర వాహనానికి గులాబీ జెండా కట్టి తరలి వెళ్లాడు. ఇది చూసిన పలువురు స్థానికులు సీఎం కేసీఆర్‌పై తనకున్న అభిమానంపై చర్చించుకున్నారు.


పెద్దవంగర : గంట్లకుంటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


కేసీఆర్ సభకు వెళ్తున్న దివ్యాంగుడు రాంబాబు

# కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కష్టాలే..

- బీఆర్ఎస్‌లో చేరిన టీక్యా తండా వాసులు
- మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ

పెద్దవంగర, నవంబర్ 1 : కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కష్టాలేనని పాలకుర్తి దేవస్థాన, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ అన్నారు. బుధవారం మండలంలోని మోత్యా తండా జీపీకి చెందిన టీక్యా తండా వాసులు బుధవారం కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీల కట్టు కథలు నమ్మవద్దని, ప్రలోభాలకు లోను కావొద్దన్నారు. పేదల సంక్షేమం కోసం పని చేసే బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ అధికార కాంక్షతో ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు సహకారంలో తండాల అభివృద్ధితో పాటు ప్రత్యేక గ్రామ పంచాయితీలను చేయడం జరిగిందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేశామన్నారు. బీఆర్ఎస్ ను ప్రజలు ఎంతగానో ఆదరిస్తున్నారనీ, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసేందుకు రెడీగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మోత్యాతండా సర్పంచ్ భీమానాయక్, బీఆర్ఎస్ నాయకులు దస్రు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నివారించాలి

### ఎస్సై సంతోష్‌కుమార్

చిన్నగూడూరు, నవంబర్ 1 : బాల్యవివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్సై సంతోష్‌కుమార్, వెటర్నరీ వైద్యాధికారి లక్ష్మి కోరారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో కైలాస్ సత్యార్థి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 14ఏండ్లలోపు పిల్లలతో పని చేయిస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వేట వేంకటేశ్వర స్వామికి గరుడసేవ

గార్ల, నవంబర్ 1 : వేట వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామికి గరుడసేవ నిర్వహించారు. తెప్పోత్సవం అనంతరం మరుసటి రోజు స్వామికి గరుడసేవ చేస్తారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అమర్ చంద్, కవి, రచయిత బూడిద అరుణ్ గౌడ్, బూడిద రాణి తదితరులు పాల్గొన్నారు.